
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 5 మార్చి 2025


# స్వాధీనం చేసుకున్న...
## 12 ఎకరాల 20 గుంటలు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 373 సర్వేనెంబర్లో కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న విషయం తెలుసుకొని కొల్చారం మండల రెవెన్యూ అధికారులు సోమవారం కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలించి భూమిని స్వాధీనం చేసుకొని అట్టి భూమిలో ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది కానిస్టేబుల్ కిరణ్ కుమార్ రాంపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. తేనెల కుంట 4-20 గుంటలు కప్పలకుంట 4 ఎకరాలు, ప్రభుత్వ స్థలం 4 ఎకరాలు మొత్తం 12 ఎకరాలు 20 గుంటల భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలి



- వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.
- పంచాయతీలలో 100% పనులు వసూలు చేయాలి.
- ప్రతినెల జిల్లా స్థాయి అధికారులు ఎంపీడీవోలు విధిగా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో తనిఖీ చేయాలి.
- ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి.

: జిల్లా అధికారులు,మండల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.

మిగతా 8లో

## జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



- రాజీమార్గం రాజమార్గం
- సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి
- కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము
- రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే
- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది
- కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు

: పోలీస్ కమీషనర్.....అనురాధ

మిగతా 5లో

## పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఉందని కొనియాడిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి,పోలీస్ కమీషనర్.అనురాధ



మిగతా 8లో

## గీతం ల్యాబ్ అత్యాధునిక శాస్త్రీయ పరిశోధనలో ముందంజ



మిగతా 4లో

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

## – మినీ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చెయాలి: సి ఐ టి యు జిల్లా కోశాదికారి జి భాస్కర్



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక ఐసిడిఎస్ ప్రజెక్ట్ పరిదిలోని దుబ్బాక భూంపల్లీ అక్బర్ పేట తోగుట దౌల్తాబాద్ మండలాల్లోని అంగన్వాడీ టీచర్ల అక్రమ అరెస్టులను సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ ఖండించారు. ఈ సందర్బంగా జి.భాస్కర్ మట్లాడుతూ ... గత 11 నెలలుగా పెండింగ్లో ఉన్న మినీ అంగన్వాడిల వేతనాలను వెంటనే విడుదల చేయాలనీ పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ప్రజాభవన్ హైదరాబాదులోని ప్రజావాణి లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు)అద్వర్యంలో మంగళవారం వినతి పత్రం ఇవ్వడానికి బయలుదేరుతున్న మినీ అంగన్వాడిలను ప్రభుత్వం పోలీసుల చేత అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని విమర్శించారు.మినీ అంగన్వాడీ లతో పాటు మేయీన్ అంగన్వాడిలను అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలించడాన్ని ఖండించారు. పోలీసులతో అక్రమ అరెస్టులు చెసే దానిపైన ఉన్న శ్రద్ధ అంగన్వాడీల సమస్యల పరిష్కారం పైన ప్రభుత్వానికి లేదనీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెరతీస్తోందన్నారు. ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అంగన్వాడీలను అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దీన అనురాధ మమత కాకనకతార తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల అక్రమ అరెస్టులు



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల అంగన్వాడీ టీచర్లనుమంగళవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం పెంచాలని ధర్నాకు వెళ్తున్న క్రమంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న వేతనాలే వస్తున్నాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన అంగన్వాడీ టీచర్లకు18 వేల వేతనాన్ని పెంచుతామని చెప్పి నేటికి నెరవేర్చలేదన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణశ్రీ, రేణుక, దుర్గేశ్వరి,మణెమ్మ,సుధా, సునీత, వీణ,రామలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# మహిళను చంపి కటకటాల పాలయ్యాడు

## హత్య కేసును చేదించిన పోలీసులు...

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలో ఓ మహిళను చున్నీతో మెడకు ఊపిరాడకుండా చేసి ఇష్టానుసారంగా ఆమెపై లైంగికంగా శారీరకంగా కలిసి, ఆమెను హత్య చేసి పారిపోయిన నిందితుడు ఎట్టకేలకు కటకటాల పాలయ్యాడు,సిఐ నయుముద్దీన్ మాట్లాడుతూ.... నేరస్తుడు,పూర్య తండ్రి నర్సింగ్ వయసు 52 సంవత్సరాలు, కులం లంబాడి- వృత్తి వ్యవసాయం గ్రామం నర్సాపూర్ మండలం మెదక్ జిల్లా అను అతడు తేదీ 28 12 2024 రోజున కేతవాత్ముని భర్త రాజు గ్రామం కన్నారం షేరితాండ కౌడిపల్లి మండలం కు చెందిన మహిళను మాయ మాటలు చెప్పి గుమ్మడిదల కళ్ళు షాప్ నుండి ఆమెను నల్లవల్లి అడవిలోకి తీసుకెళ్లి శారీరకంగా కలిసి చున్నితో ఆమె గొంతు కు చుట్టి ఊపిరాడకుండా చేసి చంపినాడు, సీఐ నయీముద్దీన్ ఆదేశాల మేరకు పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి నేరస్థుని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి ఎట్టకేలకు నేరస్తుని మంగళవారం రోజు పట్టుకొని అతను వాడిన టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ను మరియు సెల్ఫోన్లను సీజ్ చేసి నేరస్తుని రిమాండ్ కు తరలించారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



వివరాలు మీడియాకు వెల్లడిస్తున్న సీఐ

హత్య కేసును ఛేదించిన గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి వారి బృందాన్ని అభినందించిన సిఐ నయీముద్దీన్.

# రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు



మద్దూర్/మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో విశ్వనాథ శర్మ మాట్లాడుతూ జనవరి 25 నుండి మార్చి 4వ తేదీ వరకు 39 రోజులపాటు స్వామి వారి హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని లెక్కింపు చేయడం జరిగిందన్నారు. ఉండి దార వచ్చిన ఆదాయం 79,844రూ" ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ ఆదాయాన్ని దూల్మిట్ట మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ రాజేశ్వర స్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్ రెడ్డి, ఏ ఎస్ ఐ విజయ్ కుమార్, ఆలయ అర్చకులు శివప్ప, ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం,ఆలయ కమిటీ డైరెక్టర్లు ఇమ్మడి శోభ పురుషోత్తం రెడ్డి, బ్రహ్మచారి, సాంబయ్య, సరిరాం కోటిలింగాల సేవా సమితి సభ్యులు సిబ్బంది పోలీస్ సిబ్బంది పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు పెట్టించడం కొమ్మూరి తగదు

## అక్రమ కేసులు బనాయించడం కొమ్మూరికి ఆనవాయితీగా మారింది

## : సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శ

చేర్యాల: చేర్యాల మండల కేంద్రంలో జర్నలిస్ట్ లను తన అనుచరులతో, పార్టీ కార్యకర్తలతో అక్రమ కేసులు పెట్టించి పోలీస్ అధికారులతో బెదిరించడం జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి తగదని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక చేర్యాల సీపీఎం పార్టీ కార్యాలయం లో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులపై రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉందనే అహంతో చేర్యాల సీఐ ని, పోలీస్ యంత్రాగాన్ని ఉపయోగించుకొని అక్రమ కేసులను పెట్టి జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. చేర్యాల పోలీసు యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు తొత్తు పలుకడం సమాజసం కాదని పేర్కొన్నారు. ఇటీవల చేర్యాల ప్రాంతానికి చెందిన జర్నలిస్టు గణేష్ తివారిపై అక్రమ కేసు పెట్టించే ప్రయత్నమే కాకుండా పోలీసు అధికారుల నుంచి గణేష్ ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. బేసరత్తుగా అతనికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పిటిషన్ దారుడు క్షమాపణ చెప్పాలని అన్నారు. చేర్యాల లో ప్రశ్నించే జర్నలిస్టులపై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అక్రమ కేసులు బనాయించడం ఆనవాయితీగా మారిందని వాటన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని రాబోవు కొద్ది రోజుల్లో సరైన గుణపాఠం చెబుతారని మల్లారెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు కలిసి రావాలని ఆయన కోరారు. ఇకనైనా. పోలీస్ అధికారులు పద్దతి మార్చుకొని బుద్ధిగా ఉండాలని హితవు పలికారు.. జర్నలిస్ట్ లను ఇబ్బందులకు గురిచేస్తే సీపీఎం పార్టీ గా మద్దతు తెలియజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, ప్రశాంత్, రజింత్,తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ నిర్మాణాల కూల్చివేత




అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 673 లో ఇల్లీగల్ కన్స్ట్రక్షన్ లు జోరుగా జరగడంతో రెవిన్యూ అధికారులు మంగళవారం కూల్చేయతలు జరిపారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ....ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ భూములు అమ్మిన కొన్న నిర్మాణాలు చేపట్టిన కేసులు నమోదు చేస్తామని రెవిన్యూ ఇన్స్పెక్టర్ తెలిపారు. సర్వే నంబర్ 673 లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని సమాచారం రావడంతో జెసిబి లతో కూల్చేయడం జరిగిందని మీడియా సమావేశంలో తెలిపారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.



# నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డినీ పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

కౌడిపల్లి మేజర్ న్యూస్: నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి కి ఇటీవల గుండె ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని కౌడిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు చిలుముల దుర్గా రెడ్డి, పోల నవీన్ కుమార్, సందీప్ కుమార్, సంగప్ప, రుద్రప్ప తదితరులు మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సంధ్బంగా పరామర్శించిన ప్రముఖులు మదన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. అలాగే త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత క్రియాశీలంగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య గెలుపు పట్ల హర్షం

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం : పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : కరీంనగర్ ఉపాధ్యాయ బిజెపి తపస్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలవడం పట్ల పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ హర్షం వ్యక్తం చేశారు.. మంగళవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద మండల బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి సైతం భారీ మెజార్టీతో గెలుపొందుతారు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు బిజెపి కైవసం చేసుకుంటుందన్నారు.. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారు అన్నారు.. మోడీ నాయకత్వంలో అన్ని రంగాల్లో భారతదేశం అభివృద్ధి వైపు దూసుకు వెళ్తుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన



కార్యదర్శి శ్రావణ్ కుమార్ .. నాయకులు బుగుడాల కృష్ణ.. సుకుమార్ సురేష్ రాజు పటేల్ . నార్సింగ్ కృష్ణ ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితుల సమావేశం...

# పెద్ద చెరువు నీటిలో 20 లేఔట్లు మునిగి రోడ్డున పడ్డ బాధితులు...



అమీన్ పూర్ మేజర్ న్యూస్ బీ అమీన్ పూర్ పెద్ద చెరువు అనుకోని–లే–అవుట్ లు, వేయడంతో ప్లాట్లు కొన్న బాధితులు రోడ్డున పడ్డారు. ప్లాట్లు కోల్పోయిన జేఏసీ బాధితులు సమావేశం నిర్వహించారు.

చిరునామా సత్యనారాయణ మాట్లాడుతూ... శ్రీవాణి నగర్ ఆనుకుని కొన్ని లేఔట్లు వేయడంతో అక్కడ ప్లాట్లు తీసుకున్న బాధితులు రోడ్డున పడ్డారు. అమీన్ పూర్ పెద్ద చెరువుకి వర్షాకాలంలో మరియు నిత్యం పరిశ్రమల నుంచి ఇతర వాటర్ రావడంతో చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ నిండి బాధితుల ప్లాట్లు–మొత్తం మునిగిపోయాయి, పెద్ద చెరువుకు అసలు రెండు తూములు ఉండగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ బిల్డర్లు పబ్బం గడుపుతున్నారు. పెద్దచెరువు–కున్న తూములన్ని మూసి వేయడంతో చెరువు కింది భాగంలో వెంచర్లు వేసి ఇష్టా రాజ్యాంగ చెరువు నీరుని అలుగు ద్వారా పోనివ్వకుండా, అలుగులు మూసి వేయడంతో ముంపు బాధితులు అంత రోడ్డున పడ్డాం అని మంగళవారం నాడు వారు సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మొదలుపెట్టుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వినతి పత్రాలు ఇచ్చినగాని ఫలితం లేదంటూ ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా ఐదువేల కుటుంబాలను పట్టించుకోని మా ప్లాట్లు మాకు వచ్చేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ముంపు బాధితుల బృందం పాల్గొంది.

# ఎమ్మెల్సీ ఎన్నిక పట్ల తపస్ హర్షం



మేజర్ న్యూస్,నంగునూరు: కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ,మెదక్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య విజయం సాధించడం పట్ల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. నంగునూరు మండల కేంద్రంలో మంగళవారం వివేకానందుని విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయ వాదానికి పట్టం కట్టిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీపై నమ్మకం, ఉపాధ్యాయ సమస్యలపై తపస్ మాత్రమే పోరాటం చేస్తుందనే అభిప్రాయము బలంగా ఉండడంతో ఎన్నికల్లో విజయం సాధ్యం అయ్యిందన్నారు. నంగునూరు మండల శాఖ అధ్యక్షులు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు కుల మత జాతి ప్రాంత భేదాలు చూడకుండా మృదుస్వభావి అయిన మల్క కొమరయ్యను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిపించడం సంతోషకరమన్నారు. మండల ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూనియన్లకు అతీతంగా ఉపాధ్యాయులు జాతీయ వాదాన్ని గెలిపించారని తెలిపారు. మల్క కొమరయ్య గెలుపుతో ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి శాసన మండలిలో అవసరమైన బలం పెరగడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కత్తుల రాంరెడ్డి, సిద్దిపేట డివిజన్ ఇంచార్జి అనుముల వీరేశం, పరశురాములు, వీరారెడ్డి, గోవర్ధన్, తిరుపతి, సతీష్, వెంకటేశం, శ్రీనివాసరెడ్డి, కైలాసం, వెంకటేశం, లక్ష్మీ నరసయ్య, మన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "స్వపరిపాలన" దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా అవతారమెత్తి తరగతులకు వెళ్లి పాఠాలు బోధించారు. విద్యార్థులందరూ చాలా చక్కగా క్రమశిక్షణతో సమయపాలన పాటించి తమ విధులను నిర్వర్తించారు. తరగతి గదిలో పాఠాలు వినే తాము ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పడం వల్ల తమకు కలిగిన అనుభూతి మరువలేనిదని విద్యార్థులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.రోజు టీచర్లు పాఠాలు చెబితే విద్యార్థుల అల్లరి వల్ల కలిగే అసౌకర్యాన్ని ఈ సందర్భంగా తాము ప్రత్యక్షంగా తెలుసుకున్నామన్నారు. భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తామన్నారు. ప్రతిభ చూపిన ఉపాధ్యాయ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సల్లారపు పద్మా రెడ్డి, బహుమతులు ప్రధానం చేశారు. హెచ్ఎం గా మదీహ,డిఈవోగా రామ్ చరణ్, ఎంఈఓగా శశి కుమార్, ఉపాధ్యాయులుగా నాహేద, రాణా,సాదిక్ నరేందర్, రోహిత్ అరవింద్, రహీమ్, అజయ్,జిశాన్ లు



వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వరయ్య ,అర్జున్ శ్రీమతి సుకన్య, నరేష్ చంద్రకాంత్, కుమారస్వామి షాదుల్లా,పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ యూనివర్సిటీ పేరులో చాకలి అనే పదంను తొలగించండి

## : రజక సంఘం అధ్యక్షుడు జితయ్య

అమీన్ పూర్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 31 తొ కోటి ఉమెన్స్ కాలేజీకి వీరనారి చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్సిటీ అని నామకరణంతో జారీ చేశారు. ఐలమ్మ పేరుతో యూనివర్సిటీకి నామకరణం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన రజక సంఘం సభ్యులు, సంగారెడ్డి జిల్లా రజక సంఘం అధ్యక్షులు జితయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో అనేక సంస్థలకు యూనివర్సిటీలకు ఎందరో మహానుభావుల పేర్లను నామకరణం చేశారు. ఎక్కడ కూడా కులము– మతము– అనే పేరు –భావన పెట్టలేదు,కేవలం చాకలి ఐలమ్మ అనే పదం ఎక్కడైనా వాడుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా చాకలి అనే పదాన్ని తొలగించి– వీరనారి ఐలమ్మ లేదా చిట్యాల ఐలమ్మ అనే పేరుతో మాత్రమే నామకరణం చేయాలని రజక సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అండ

## : నగేష్ శేట్కర్



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు నగేష్ షట్కార్ అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన దాసరి సాయమ్మ ఇటీవల బ్రెయిన్ ట్యూమర్ తో మరణించడంతో హాస్పటల్ సిబ్బందితో మాట్లాడి మూడు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించారు. అయిన వెంటనే పిసిసి సభ్యుడు కర్నే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్, ఆర్యన్ సంతోష్, భాను గౌడ్, జహంగీర్, తదితరులున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్ధిపేట పట్టణంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థినీ,విద్యార్థులకు పాఠాలు చెప్పారు.ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తమ అనుభవాలను చెబుతూ ప్రతి రోజు తమకు విద్యాబుద్ధులు బోధించడానికి ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారో తమకు తెలిసొచ్చిందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోతుకు నరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు.దీనివల్ల విద్యార్థుల్లో స్వీయ అభ్యసన సామర్థ్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు,భోదనా,భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య పనులను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

### – వారానికి రెండు మూడు సార్లు మాత్రమే చెత్త తరలింపు

రేగోడు మేజర్ న్యూస్: పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్యదర్శి రేగోడు మండలం లోని దోసపల్లిలో పట్టించుకోవడంలేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య మంగళవారం తెలిపారు. దోసపల్లి గ్రామంలో నీ పలు వార్డులలో వారానికి రెండు మూడు సార్లు చెత్త సేకరిస్తున్నారని మిగతా రోజుల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉంటుందని చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు పెరిగి వైరల్ ఫీవర్ వస్తున్నాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శి ,సిబ్బంది దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ట్రాక్టర్ లో ఇంధనం పోయడానికి డబ్బులు లేవని ఎవరైనా దాతలు ముందు వచ్చి డబ్బులిస్తే చెత్త తరలించడానికి సిద్ధంగా ఉన్నామని పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది చెబుతున్నారని మండల పార్టీ అధ్యక్షులు అన్నారు. గ్రామంలో ప్రతి రోజు చెత్త తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి రాజు వివరణ కోరగా టైరు పంచర్ ఐ పగిలిపోవడం వల్ల రెండు మూడు రోజులు చెత్త సేకరించ లేక పోయామని ప్రతిరోజు చెత్త సేకరిస్తామని కార్యదర్శి తెలిపారు.

# గీతం ల్యాబ్ అత్యాధునిక శాస్త్రీయ పరిశోధనలో ముందంజ

## ● జాతీయ సైన్స్ దినోత్సవం నాడు శ్రీకారం ● పరిశోధన సంస్కృతికి గీతం పెద్దపీట వేస్తుంది

పటాన్ చేరు మేజర్ న్యూస్ : పరివర్తనాత్మక పరిశోధన సంస్కృతిని పెంపొందించే దిశగా గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం గణనీయమైన ముందడుగు వేసింది. గీతం ప్రాంగణాలన్నిటిలో మల్టీ డిస్నేనది యూనిట్ ఆఫ్ రీఛార్జ్ ఆఫ్ ట్రాన్స్లేషన్ అనువాద చొరలపై బహుళ వివాహ పరిశోధన విభాగాలను ఏర్పాటు చేసింది. జాతీయ సైన్స్ దినోత్సవం నాడు గీతం హైదరాబాదులో శ్రీకారం చుట్టుకున్న ఈ చొరవ విభిన్న రంగాలకు చెందిన పరిశోధనకుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి సాంప్రదాయ విద్య సరిహద్దులను అధిగమించే సంక్లిష్ట సవాళ్లకు వినూత పరిష్కారాలను చూపేలా రూపొందించింది. మధునాతన మెటీరియల్స్ ఆవిష్కరణలు..

వివిధ శాస్త్రీయ పారిశ్రామిక డొమైన్లలో సంభావ్య అనువర్తనలతో కొత్త పదార్థాలపై పరిశోధనలు, మెటీరియల్తో సైన్స్ బృందం మార్గదర్శకంగా ఉ ంది. అదనాతన పదార్థాలను అభివృద్ధి చేయడంపై వారి దృష్టి నిలిపి శక్తి నిల్వ, నానో టెక్నాలజీ, బయో మెడికల్, ఇంజనీరింగ్ వంటి రంగాలను మారుస్తుందని అనీ అధిక పనితీరు గల పదార్థాలను పరిష్కారాలను



చూపుతుందని విశ్వసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గీతం అధ్యాపకులు, ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి , పోలిస్ కమీషనర్. అనురాధ

### ✦ మూడు సెంటర్లు ఎంపిక ✦ నివేదికలను ఉన్నతాధికారులకు అందిస్తాం

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నీట్ యూజీ ఎగ్జామినేషన్ - 2025 ఎంట్రన్స్ పరీక్ష మే 4 న జిల్లాలో మూడు సెంటర్లలో నీట్ ఎంట్రన్స్ పరీక్షను నిర్వహించడానికి మంగళవారం జిల్లా స్థాయి కోఆర్డినేషన్ కమిటీ చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధ తో కలిసి జిల్లా కేంద్రం లో పలు విద్యాసంస్థలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో ప్రతిభ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధార్థ హై స్కూల్, పొన్నాల శివారులోని ఇందుర్ కళాశాల, వికాస్ హై స్కూల్ లను క్షేత్ర స్థాయి-ంలో నేషనల్ టెస్టింగ్ కమిటీ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం నీట్ పరీక్ష కూ కావలసిన సౌకర్యాల సదుపాయాలను పరిశీలించారు. సెంటర్లలో ఎలక్ట్రిసిటీ కనెక్షన్, అన్ని గదులకు సీసీ కెమెరా ఏర్పాటు, ఫర్నిచర్, పార్కింగ్ ఫెసిలిటీ దివ్యంగా విద్యార్థుల కోసం ర్యాంపు ఇలా అన్ని సౌకర్యాలు తో కూడిన సెంటర్లను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పరిశీలించిన అన్ని విద్యా సంస్థలలో డిస్టిక్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మూడు



సెంటర్లను ఎంపిక చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీరి వెంట అర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్ చంద్రబోస్, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఎల్ఓసి ని అందజేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

కౌడిపల్లి మేజర్ న్యూస్: నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత రెడ్డి సహకారంతో మండల పరిధిలోని వెల్మకన్న గ్రామానికి చెందిన తుడుం దుర్గయ్య అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ వైద్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని స్థానిక శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి మంగళవారం నాడు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి సోషల్ మీడియా కన్వీనర్ సార ప్రతాప్ గౌడ్, వెల్మకన్నా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రవి సాగర్, మలిపెద్ది రమణ , మల్లేశం తదితరులు ఉన్నారు.






# 8 వ తేదిన జిల్లా న్యాయస్థానాలలో లోక్ అదాలత్ : సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....జాతీయ న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాలమేరకు ఈనెల 8 వ తేదిన మెదక్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తెలిపారు. మంగళవారం మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గౌరవ చైర్ పర్సన్ గారి ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం. అని అన్నారు అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉం డదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్లో వేగంగా కేసులు పరిష్కారం అవటమే కాకుండా ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయన్నారు. కక్షిదారులు న్యాయస్థానానికి కట్టిన కోర్టు ఫీజు తిరిగి పొందవచ్చు అని వివరించారు.. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కక్షిదారులకు న్యాయసమ్మతమైన కక్షిదారుల సమ్మతమైన నిబంధనలతో అవార్డు ఇస్తారన్నారు. దీని మీద అప్పీలుకి వీలులేకపోవటం వల్ల ఇదే చివరి తీర్పు అవుతుందని చెప్పారు. కావున మెదక్ జిల్లా కక్షిదారులు అందరూ కూడా ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ జాతీయ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని, మరియు ప్రజలందరూ ఒక సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జీవించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోరుతుంది. అని వివరించారు.

# ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని గ్రామ తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో స్థానిక ఎమ్మెల్యే సిసి రోడ్డు పనులకై 30 లక్షల నిధులు మంజూరు చేయడంతో రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. గ్రామంలో సీసీ రోడ్డు పనులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగరాజు,భాస్కర్,కిషన్, స్వామి,సూర్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# కడవేరుగు బ్రిడ్జికి అడ్డంగా ఉన్న 33 KV విద్యుత్ వైర్లను తొలగించిన విద్యుత్ శాఖ

## ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి సహకారంతో నిర్మాణం అయిన నూతన బ్రిడ్జి ప్రారంభోత్సవానికి అడ్డంకిగా ఉన్న 33 KV విద్యుత్ లైన్ తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కడవేరుగు మాజీ తాజా ఎంపీటీసీ గదరాజు యాదగిరి గారు మరియు ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే ఎమ్మెల్యే గారు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ప్రారంభోత్సవానికి అడ్డంకిగా ఉన్న 33 KV లైన్ ను తొలగించాలని ఆదేశించారు వెనువెంటనే అధికారులు అడ్డంగా ఉన్నటువంటి 33KV లైన్ ను మల్లించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయంలో నెలలోపు మగ శిశువు వదిలివేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీ పూరి జగన్నాథ్ ఆలయంలోని ఓ టేబుల్ పై నెలలోపు వయసు గల మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన సంఘటన మంగళవారం రాత్రి 8:00 జరిగింది. స్థానికులు బాబును గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సిఐ ఎం.రవీందర్ రెడ్డి శిశువు సమాచారం తెలిసినచో పోలీస్ స్టేషన్ 8712656729, 8712661841 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# హర్యానా గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన : పోలిస్ కమీషనర్.అనురాధ

● పుష్పగుచ్చాలు అందజేత ● పోలిస్‌ల గౌరవ వందనాన్ని స్వీకరించిన గవర్నర్
● గవర్నర్ పర్యటనకు పటిష్ట బందోబస్తు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ బీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళ వారం రోజున జిల్లా పరిధిలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి, కొండపోచమ్మ తల్లి దర్శనానికి వచ్చిన సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ కొము రవెల్లి టెంపుల్ గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు తదనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని





గవర్నర్ స్వీకరించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఎసిపి సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఆర్ఎస్ఐ రోహిత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గవర్నర్ బండారు దత్తాత్రేయ ను మర్యాద పూర్వకంగా కలిసిన : జిల్లా కలెక్టర్ . మను చౌదరి

● కొండపోచమ్మకు ప్రత్యేక పూజలు ● గవర్నర్ ను సన్మానించిన గొల్ల కురుమలు ● పట్నం వేసి మొక్కులు అప్పగింత





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళ వారం రోజున కుటుంబ సమేతంగా జిల్లా పరిధిలోని కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి దర్శనానికి రాగా జిల్లా కలెక్టర్ ఎం .మను చౌదరి , గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళ వేరువేరుగా పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అలాగే ప్రభుత్వ లాంఛనాల ప్రకారం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. తదుపరి శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకుని పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం జగదేవ్పూర్ మండలంలోని కొండపోచమ్మ ఆలయాన్ని చేరి కొండపోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలు గవర్నర్ ను సన్మానించారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

✦ రాజీమార్గం రాజమార్గం ✦ సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి
✦ కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము ✦ రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే ✦ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది ✦ కొట్టుకుంటే ఒకరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరు గెలుస్తారు : పోలిస్ కమీషనర్.....అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 08 న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని పోలీస్ కమీషనర్ అనురాధ మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని అన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం చెట్ల పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. పాఠాలు బోధించడంతో పాటు డీఈవోగా, ఎంఈఓగా పాఠశాలను సందర్శించి,పరిశీలించి తనిఖీ నిర్వహించటం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాకీర్ హుస్సేన్ మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం అభినందనీయమని అన్నారు. డిఈఓ లోహిత్,ఎంఈఓ నవీన్ కుమార్,ప్రధానోపాధ్యాయులుగా యశ్వంత్ మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా వారి వారి పాత్ర నిర్వహించారు. దీని వల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ



అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాస్కర్, వేణు, జగదీష్, కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# జిఎంఆర్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం




గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలం సంగాపూర్ గ్రామంలో గల జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం ఈనెల 9న నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం ఆర్గనైజర్ మ్యాజిక్ భాస్కర్ మీడియా కోఆర్డినేటర్ జంగం బాల ప్రకాష్ తెలిపారు. జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదివినా 1988-2000 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠాలు బోధించిన గురువులను సత్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఆయా సంవత్సరాల లో కళాశాలలో చదివినా పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున మహా సమ్మేళనానికి హాజరుకావాలని వారు కోరారు. పాలిటెక్నిక్ కళాశాలలో చదివి వివిధ హోదాలలో ఉద్యోగాలు చేస్తున్న వారు సైతం ఇతర రాష్ట్ర దేశాల నుండి సమ్మేళనానికి హాజరుకానున్నట్లు వారు చెప్పారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో ప్రజల భాగస్వామ్యం కీలకం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ఈ నెల 25 వరకు కొనసాగనుందని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు సర్వేలో తప్పనిసరిగా పాల్గొని పట్టణ అభివృద్ధికి స ్ వ ా క ్ రి ం చా ల ని కోరారు. ఆన్లైన్ లో సమాధానాలు ఇవ్వండి ప్రజలు %ఙఙ.ంఙఓ్ఎష్ట్ర– ఋతీజవనెంష్ఘు.ఎన్త్రస్త్ర.న్త్రశీజ.ఱఅ% వెబ్సైట్లో లభించే ప్రశ్నలకు సమాధానాలు అందించడం ద్వారా తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని కమిషనర్ సూచించారు. ఈ సర్వే ద్వారా మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షన్లో ర్యాంకు నిర్ణయించబడుతుందని ఆయన వివరించారు. పట్టణ స్వచ్ఛతకు ప్రజల సహకారం అవసరం. స్వచ్ఛత పరిరక్షణలో ప్రజలు కీలక పాత్ర పోషించాలని, వారి అభిప్రాయాలే స్వచ్ఛ ర్యాంకింగ్లో ప్రతిబింబిస్తాయని కమిషనర్ స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధికి ఇది మంచి అవకాశం అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

**- ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : అసమర్థ కాంగ్రెస్ పాలనతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ఆరోపించారు. సాగునీరు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు కేసీఆర్ అండగా నిలబడి జిల్లాలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులను నిర్మించారని కెసిఆర్ పాలనలో మండుటెండల్లో సైతం మత్తడి దుంకి నీళ్లు ప్రవహించేవని ఆయన అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటూ రైతులకు సాగునీరు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీరు అందించామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఎండాకాలం రాకముందే ప్రజలు తాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ నేతలు పదవుల కోసం కుమ్ములాడుకుంటూ నియోజవర్గ ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పంటలు ఎండిపోక ముందే రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వ్యభిచార గృహం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏన్సాన్ పల్లి గ్రామ శివారులో బాలరాజు యశోద, ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటి యజమానురాలు ఒకవిటుడు, ఒక మహిళను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.మంగళ వారం రోజున మధ్యాహ్నం సమయమున బాలరాజు యశోద, తన ఇంటిలో వేరే ఆడవారిని తీసుకొని వచ్చి వ్యభిచారం చేయుచున్నదని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది వెళ్లి దాడి చేసి నిందితుడు విటుడు మోతే శేఖర్ తండ్రి కనకయ్య, వయస్సు 21 సంవత్సరములు, గ్రామం పాలమాకుల, మండలం నంగునూరు. అతనిని మరియు ఒక మహిళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1700 రూపాయలు, 03 కండోమ్స్, 3 సెల్ ఫోన్స్, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని వ్యభిచార గృహ నిర్వాహకురాలు, మరియు విటుడు, విటురాలను త్రీ టౌన్ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో పట్టణాలలో గ్రామాలలో కానీ ఇతర ప్రదేశాలలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలు, జూదం, పేకాట, వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారమున్న, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



# జెడ్.పి.హెచ్.ఎస్ నాగపురిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం జడ్.పి.హెచ్.ఎస్ నాగపురి పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవం లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు 37 మంది పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టే ఐలయ్య గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది అని కొన్ని తరాలను విద్యావంతులుగా తీర్చిదిద్దగలరనిఅన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృష్ణమూర్తి,పద్మ, నిరుపమ, విజయ్ కుమార్ మనోజ్,ప్రకాష్ రెడ్డి, మాదవి, యాదగిరి, స్వర్ణ కుమార్, కనకలింగం, రాజేశ్వరి, ఫహీం సుల్తానా, ఉమర్, స్వామి లు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనంను జయప్రదం

## : ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సారంపల్లి వాసుదేవ రెడ్డి

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో 1970 నుండి 2025 వరకు విద్యార్థి ఉద్యమం ఎస్ఎఫ్ఐ లో పని చేసిన నాయకులు కార్యకర్తల ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఈనెల 23 షాహిద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ నగరంలోని కాళోజి కళాక్షేత్రంలో జరిగే పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సారంపెల్లి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు చేర్యాల పట్టణ కేంద్రం లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చేర్యాల దివిజన్ పరిధిలోని ఉమ్మడి చేర్యాల,ఉమ్మడి మద్దూరుమండలాల్లో పనిచేసిన పూర్వ SFI విద్యార్థుల సన్నాహక సమావేశం జరిగింది, ఈ సమావేశానికి శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా వాసుదేవ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1970 నుండి 2025 వరకు విద్యార్థి రంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించి విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు విద్యార్థులలో విద్యారంగ సమస్యలతో పాటు దేశభక్తి యుత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎస్ఎఫ్ఐ కీలకపాత్ర పోషించిందన్నారు. దేశంలో అసమానతలు లేని సోషలిస్ట్ సమాజం కోసం పోరాటం చేస్తుందనీ ఆయన అన్నారు,రాబోయే కాలంలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐ లో చేరి విద్యార్థి రంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేయాలని ఆయన పిలిపించారు. అనంతరం ఈ నెల 23,న హన్మకొండ కాళోజీ కళా క్షేత్రం



లో జరిగే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శులు గానుగుపాటి గంగాధర్, దొగ్గేల తిరుపతి, ఉమ్మడి జిల్లా నాయకులు మొకు కనక రెడ్డీ, రాళ్ళబండి గురుమూర్తి, రాళ్ళబండి పరిపూర్ణం, మెర్గోజు జనార్దన్, సుంచు విజేందర్, కరోళ్ళ యాదగిరి,మాచెర్ల విష్ణు, దుర్గయ్య, గద్దల మహేందర్, బండమిది కరుణాకర్, బండకింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్,మూస్యాల ప్రభాకర్, బక్కెల్లి బాలకిషన్, రాళ్ళబండి భాస్కర్, బొంగొని భాస్కర్,SFI జిల్లా కార్యదర్శి అముదాల రంజిత్ రెడ్డి,SFIచేర్యాల డివిజన్ కార్యదర్శి తాడురి భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ సెంటర్ల పరిశీలన



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మండల పరిధిలోని ఇంటర్మీడియట్ సెంటర్స్ ను మంగళవారం విజిట్ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎంఈఓ,ఎంఈఓ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ సందర్భంగా అమీన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి ముందస్తుగా పాఠశాలలను స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ తో కలిసి పరిశీలించారు. స్టూడెంట్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమకూరుస్తామని ఆయన తెలిపారు.

# ప్రైవేట్ అప్పుల నుండి రైతులకు ఉపశమనం,రైతులకు సువర్ణావకాశం

## - దీర్ఘకాలిక రుణాలకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి : రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు

సిద్దిపేట:మేజర్ న్యూస్: రైతులను ప్రైవేటు అప్పుల ఊబి నుండి బయటపడేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకర్లకు మార్గదర్శకాలు జారీ చేసిందని రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు అన్నారు.మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రైతు రక్షణ సమితి నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.పంట రుణాలకు అదనంగా మొదటి ప్రాధాన్యతతో దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలను మంజూరు చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చిందన్నారు.అలాగే రాష్ట్ర హైకోర్టు రిజర్వ్ బ్యాంక్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని మార్గదర్శకాలు ఇచ్చినందున సిద్దిపేట కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకర్లతో రైతు సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారని తెలిపారు.దీని ప్రకారం రైతులు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాల కోసం వారి సంబంధిత బ్యాంకులలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మీడియా సమావేశంలో రైతు రక్షణ సమితి జిల్లా



అధ్యక్షులు రామలింగారెడ్డి, నాయకులు రాజేశం,శ్రీనివాస్, మల్లికార్జున్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,వెంకటరెడ్డి,భూపతిరెడ్డి,లక్ష్మయ్య,సంతోష్ రెడ్డి,అంజిరెడ్డి,రాజిరెడ్డి,లింగారెడ్డి, ప్రతాప్ రెడ్డి,మోహన్ రెడ్డి, మాధవరెడ్డి,దేవయ్య,బాల నర్సులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి

## త్వరగా కోలుకోవాలని తునికి నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు : బిఆర్ఎస్ అధ్యక్షులు సార రామా గౌడ



కౌడిపల్లి మేజర్ న్యూస్: నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి కి ఇటీవల గుండె శ్రతచికిత్స జరిగిందని తను త్వరగా కోలుకోవాలని మండల బిఆర్ఎస్

అధ్యక్షులు సార రామా గౌడ్ దంపదలు మంగళవారం నాడు తునికి నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామ గౌడ్ మాట్లాడుతు మదన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని తిరిగి ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు చేయాలని తను ఆయురాగ్యలతో ఉండాలనీ అమ్మవారి ఆలయంలో పత్యక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాశిస్సులు

## - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే అందోల్ నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.



# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, మర్కుక్ పోలీసుల దాడి

మర్కుక్ మేజర్ న్యూస్: మర్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్కుక్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మర్కుక్ పోలీసులు వెళ్లి మంగళవారంరైడ్ చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు మరో నలుగురు పారిపోయినారు. వారి వద్ద నుండి 8,590/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకొని
మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామన్నారు

**పేకాట ఆడిన వారి వివరాలు**

1 పాపోల్ల బాలరాజ్ తండ్రి కిష్టయ్య.
2 రంగా కృష్ణ తండ్రి నర్సింలు
3 బత్తుల నరేష్ తండ్రి నర్సింలు
4 మోర్సు రవీందర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి అందరి నివాసం మర్కుక్

**పారిపోయిన వారి వివరాలు**

5 ఎర్రగుంట ప్రవీణ్ తండ్రి యాదగిరి, నివాసం మర్కుక్
6 బయ్యారి రాంసింగ్, నివాసం గంగాపూర్
7 అన్నారం నాగిరెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, నివాసం మర్కుక్
8 నిరుడి నాగరాజు తండ్రి నర్సింలు, నివాసం మర్కుక్
9 అచ్చమ్మ గారి పాండురంగం తండ్రి బిక్షపతి, నివాసం మర్కుక్.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మర్కుక్ పోలీసులు మాట్లాడుతూ



గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# సర్పంచ్ గా గెలవాలని, 30 మంది కార్యకర్తలతో, వట్టిపల్లి వెంకట కాజా ఆశ్రమానికి, పాదయాత్ర

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్. పుల్కల్ మండల్ ,పెద్దరెడ్డిపేట గ్రామస్తుడు కుమ్మరి లింగయ్య, వృత్తి ఓడిఎఫ్ ఉద్యోగి .కానీ రాజకీయంగా మంత్రి దామోదర రాజనర్సింహ అనుచరునిగా కాంగ్రెస్ పార్టీలో చేరి ,తన గ్రామ సేవ చేయాలనే తపనతో, గ్రామంలో ఇప్పటికే వారు ఫలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ గా గెలవాలని కుమ్మరి లింగన్న 30 మంది కార్యకర్తలతో కలిసి ,వట్టిపల్లి మండల కేంద్రంలో గల ,వెంకట కాజా ఆశ్రమానికి చేరుకొని, దర్గా చుట్టూ ప్రదక్షిణలు చేసి ,తాను గెలవాలని అప్పగారికి పూజ నిర్వహించినారు. లింగయ్య మాట్లాడుతూ ,తన నివాస గ్రామం పెద్దరెడ్డిపేట ను మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానన్నారు . ఈయొక్క కార్యక్రమంలో లింగయ్య తో పాటు గ్రామ కార్యకర్తలు ,ఇతరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ ప్రారంభం రోజునే బయటపడ్డ లీకేజీలు

***– అడుగడుగునా లీకేజీలతో ప్రాజెక్టు విఫలమైందని స్థానికుల ఆందోళన***

జిన్నారం మేజర్ న్యూస్:ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ప్రాజెక్ట్ బొల్లారం మున్సిపాలిటీలో విఫలమైందంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం బీసీ కాలనీలో మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి స్థానికులతో కలిసి మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నల్లాను ఘనంగా ప్రారంభించగా... మరోవైపు బీరప్ప బస్తి 11వ వార్డ్ లో పైప్ లైన్ల నిర్మాణం అస్తవ్యస్తంగా చేపట్టడంతో లీకేజీలు ఏర్పడి తాగునీరు వరదల రోడ్డుపై పారింది.దీంతో స్థానికులు అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నో అంచనాలతో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ ప్రాజెక్ట్ సంబంధిత అధికారుల బృందం నిర్లక్ష్యంతో అడుగడుగునా లోపాలను ఎత్తు చూపుతున్నాయని వాపోతున్నారు.లీకేజీలు ఏర్పడి నీరు వృధా







అవుతున్నా కూడా తనిఖీలు చేయకపోవడం వారి పనితనానికి నిర్లక్ష్యంగా పేర్కొన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా తాగునీటి సరఫరా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్న మరో పక్క అస్తవ్యస్త నిర్మాణాలతో పలు కాలనీలో సమస్యలు తలెత్తుతున్నాయి. వాటిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యంగా పర్యవేక్షణ లేకుండా పోయింది. ఎక్కడ చూసినా పైప్ లైన్ నిర్మాణ లోపాలు బయట పడుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మరి అధికారులకు ఇవన్నీ కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని, మరి ప్రాజెక్టు పూర్తయిన తాగునీరు ఇంటింటికి ఎప్పుడు సక్రమంగా చేరుతుందోనని స్థానికులు ఎదురుచూపులు చూస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి తాగునీటి సరఫరా సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

# టీ జి ఎం ఎస్ పోతుల బొగుడ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన వార్షికోత్సవము.

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్: వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ లో గల ,టి జి ఎం ఎస్, పాఠశాలలో ఎంతో ఘనంగా వార్షికోత్సవం నిర్వహించినారు . ఈ ఉత్సవంలో విద్యార్థినీ విద్యార్థులు, రకరకాల నృత్యాలు ,నాటకాలు వేసి ,చూపరులను ఆకట్టుకున్నారు. ఆటపాటలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. ఎంఈఓ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ,తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల, పెద్దలపట్ల, గౌరవ మర్యాదలు పాటించాలన్నారు. తల్లి తండ్రి గురువులను మరవరాదన్నారు. ప్రిన్సిపాల్, దీన ,2024 .2025 వార్షిక ప్రణాళిక , పాఠశాలఅభివృద్ధి, గురించి వివరించినారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు ,చదువుతోపాటు మంచి సంస్కారం నేర్చుకోవాలన్నారు .తల్లిదండ్రుల పేరు




నిలబెట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా ఎంఈఓ గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్,దీన ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ నేల ప్రారంభోత్సవం శుభాకాంక్షలు తెలిపినా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, మేజర్ న్యూస్ ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు అని ఏసయ్య తెలిపారు ఈ పవిత్ర మాసంలో ఉపవాసాలు, దీక్షలు, ఆధ్యాతిక్మక చింతన, దానాలు, ధర్మాలు చేపడతారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక రాకతో ముగుస్తుంది. అల్లా అనుగ్రహం మీకు ఎల్లవేళలా ఉండాలని, మీ జీవితాన్ని సుఖశాంతులతో ఆనందంగా గడపాలని కోరుకుంటూ రంజాన్ మాసం ప్రారంభం సంధర్బంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏసయ్య.

# సి పి 509 సీడ్ మొక్కజొన్నతో అధిక దిగుబడి

**-వెంకటాపూర్ లో సీపీ సీడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన**

**-ఏరియా మేనేజర్ బైతి పర్శరాములు**




సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: సిపి 509 సీడ్ మొక్కజొన్నతో రైతులకు అధిక దిగుబడి ఆదాయం పొందవచ్చని సిపి ఏరియా మేనేజర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో విష్ణు పొలంలో సీపీ 509 మొక్కజొన్న సీడ్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపి 509 రకం వలన సీడులో వ్యాధులు తట్టుకునే సామర్థ్యం ఎక్కువ ఉంటుందని అన్నారు. అదేవిధంగా నాణ్యత బరువు వాతావరణం తట్టుకునే శక్తి సామర్థ్యం కలిగిన కొత్త రకం అని తెలిపారు. రైతులు సిపి సీడ్ మొక్కజొన్న పంట వేసి ఎక్కువ ఆదాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంధం సరస్వతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష పాడ్స్, పరీక్ష సామగ్రి పంపిణి



మునిపల్లి మేజర్ న్యూస్: గంధం సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపల్లిలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పరీక్ష సామగ్రిని ఎంఈఓ భీమ్ సింగ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ భీమ్ సింగ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఒత్తిడి కాకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. గంధం సరస్వతి ఫౌండేషన్ చైర్మన్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందజేయడం అభినందనీయమని అన్నారు. అంతకు ముందు మునిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ చదువుతున్న 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు కల్పన, ఉషశ్రీ, శ్రీవిద్య, స్వరూప రాణి, ఆంజనేయులు, శైలజ, సుభాష్ రావు, కరుణాకర్ రెడ్డి, రమేష్, జూనియర్ అసిస్టెంట్ పాషా, అష్రాఫ్ అలీ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఉందని కొనియాడిన

## జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి,పోలీస్ కమీషనర్.అనురాధ

● పెట్రోల్ పంపు, పోలీస్ కన్వెన్షన్ సెంటర్ సందర్శన ● విశాలమైన పార్కింగ్ , ఆహ్లాదకర వాతావరణంలో ఉంది



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ,నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ పంపును మంగళ వారం రోజున జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి పోలీసు కమిషనర్ అనురాధ తో కలిసి సందర్శించారు. ఇరువురు కలసి పొన్నాల గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన పెట్రోల్ పంపును సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ నూతన పెట్రోల్ పంపు నిర్మాణం జరిగిన తీరు గురించి కలెక్టర్ కు వివరించారు. త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతంగా ఆహ్లాదకరంగా విశాలమైన ప్రదేశంలో నిర్మించడం జరిగిందన్నారు. విశాలమైన పార్కింగ్ ఉందని అద్భుతంగా ఉ ందని కొనియాడారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ వివరాలను పోలీస్ కమిషనర్ కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా మార్కింగ్ చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు ,పంచాయతీ కార్యదర్శులతో, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 136821 మంది అర్హులుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరు ఇచ్చిన ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎల్ఆర్ఎస్ డబ్బుల బ్యాలెన్స్ త్వరగా వసూలు చేయాలన్నారు. అన్ని గ్రామాలలో ఇంటి పన్నులు 100% వసూలు చేయాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని గ్రామాలలో ముందస్తు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా గ్రామీణ మంచినీటి సరఫరా, మిషన్ భగీరథ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు కనీసం 60 మందికి కొత్తపనులు ఉపాధి కల్పించేలా ఉపాధి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ,పంచాయతీ సెక్రెటరీ అవసరమైన పనులు గుర్తించాలని ప్రజలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ సిసి రోడ్లు అనుమతులు ఉన్న ఇతర రోడ్లు వేగవంతంగా పూర్తి చేయాలని ,పాఠశాలలకు ,ఎంపీడీవో కార్యాలయాలకు, ఆసుపత్రులకు ,మండలాల్లోని కమ్యూనిటీ అవసరాలకు గుర్తించిన మంజూరైన రోడ్లను వేగవర్ధంగా పూర్తి చేయాలని అన్నారు.మండల స్థాయిలో ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో మిషన్ భగీరథ గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా పైప్లైన్లు డ్యామేజ్ అయితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని హ్యాబిటేషన్లలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని. అన్ని గ్రామపంచాయతీలో మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పశువుల నీటి తొట్టెలలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఈసారి ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఎంపీడీవోలు , ప్రత్యేక అధికారులు గురుకులాలలో సంక్షేమ వసతి గ్రహాలలో ప్రతినెల తప్పనిసరి తనిఖీలు చేయాలని ,మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన



భోజనం అందాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలు, గురుకులాలలో కూరగాయల స్టోరేజ్ పై పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ సెక్రటరీలు ఈ విషయంలో గురుకులాలు వసతి గృహాల సిబ్బందిని సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో

అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డిపిఓ సాయిబాబా ,పి డి హౌజింగ్ చలపతి రావు , జిల్లాలోని ఎంపీడీవోలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కడవెరుగు గ్రామంలో నూతన పి.టిఆర్. పవర్ ట్రాన్స్ఫార్మర్ బిగించిన విద్యుత్ శాఖ.



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కడవెరుగు గ్రామ సబ్ స్టేషన్లో లో వోల్టేజ్ సమస్య ఉన్నదని మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే విద్యుత్తు అధికారులతో మాట్లాడి నూతన పి. టి ఆర్. పవర్ ట్రాన్స్ఫార్మర్ ను బిగించడం చేయడం జరిగింది కావున కడవేరుగు గ్రామస్తుల పక్షాన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి మరియు విద్యుత్తు అధికారులకు ఏ. ఈ మరియు డి.ఈ.గార్ల కు ధన్యవాదాలు తెలియజేశారు.

# పాతూర్‌లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం



మర్కుక్ మేజర్ న్యూస్: మండలం లోనిపాతూరు గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న రేణుక ఎల్లమ్మ కళ్యాణం అంగరంగ వైభవంగా మంగళవారం జరిగింది ఎల్లమ్మ గుడి పూజారి భూకల బాగవ్వ.ఆధ్వర్యంలో శివసత్తులతో విన్యాసాలతో. పోతరాజుల నిత్యాలతో. ఎల్లమ్మ కళ్యాణం భక్త జనం మధ్య పెద్ద పటం శివసత్తుల తొక్కడం జరిగింది అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఒగ్గు కళాకారుడు మామిళ్ల యాదగిరి యాదవ్ఆధ్వర్యంలో ఒగ్గు కథ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకోవడం జరిగింది పెద్దపటం తొక్కడం జరిగింది ఈ కార్యక్రమంలో శివసత్తులు'అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తితో ఉపాధి అభినందనీయం

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో గడ్డమీది రాజు నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై క్లీనింగ్ షాపును పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. స్వశక్తితో యువత ముందడుగు వేసి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, రాజు గౌడ్, సుధాకర్ గౌడ్ , సర్దార్ రెడ్డి, సుధాకర్ యాదవ్, సీతారాం సింగ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు - కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

## - పరీక్షలు జరిగే ప్రదేశాలలో(163) సెక్షన్ అమలు - 2025-ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల పరిశీలన : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.... నేటి నుంచి 23 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల -2025 నిర్వహణకు మంగళవారం జిల్లా కేంద్రంలో.కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు (30) సెంటర్లలో ఇంటర్ మొదటి సంవత్సరం-6066, రెండవ సంవత్సరం- (6418) మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని తెలిపారు.ఇందులో జనరల్ 11408 మంది , ఒకేషనల్-1026 మొత్తం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం, ఒకేషనల్ మొత్తం కలిపి-12484మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉందని చెప్పారు.పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల నియమనిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి,






సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. పరీక్షలు నిర్వహించి ఏరియాలలో జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కుల్చారం తాసిల్దార్ గఫార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.